# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 08 మే 2025

DIGITAL EDITION


## యావత్ దేశానికే గర్వకారణం..

### ఆపరేషన్ సిందూర్ పై మోదీ ఫస్ట్ రియాక్షన్!

ప్రజా గొంతుక డెస్క్ ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కేబినెట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైన్యం అద్భుతంగా పని చేసిందని అన్నారు.ఇది యావత్ దేశానికి గర్వకారణమైన క్షణమని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధాని మోదీ ఈ విషయం గురించి మాట్లాడుతూ.. భారత త్రివిధ సైన్యాలను అభినందించారు.ఈ సమావేశానికి సంబంధించిన వీడియో కూడా బయటకువచ్చింది. ఈ సమావేశంలో, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాని మోడీకి కుడి వైపున, హెూంమంత్రి అమిత్ షా ఎడమ వైపున కూర్చున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం గురించి ప్రధాని మోదీ తన మంత్రివర్గానికి చెప్పినప్పుడు, సభ్యులందరూ టేబుల్ చప్పట్లు కొట్టడం ద్వారా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## పేదవాడి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నాన్నారు

## 250 మందితో హైడ్రా పోలీస్ స్టేషన్..

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరానికి మరో కీలక రక్షణ వేదిక సిద్ధమవుతోంది. హైడ్రా పోలీస్ స్టేషన్, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు మే 8న అధికారికంగా ప్రారంభం కానుంది.స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించనున్నారు. బుద్ధ భవన్ సమీపంలోని హైడ్రో ప్రధాన కార్యాలయం పక్కనే నిర్మించిన ఈ ఆధునిక పోలీస్ స్టేషన్ రవాణా, అత్యవసర సేవలకు మరింత బలాన్ని చేకూర్చనుంది






## పిల్లల చదువు కోసం రూ.10 కోట్ల దానం

ప్రజా గొంతుక డెస్క్ హీరో సూర్య మంచి మనసు చాటుకున్నాడు. గత కొన్నాళ్లుగా సినిమాలైతే చేస్తున్నాడు గానీ సరైన హిట్ పడట్లేదు. రీసెంట్ గా రెట్రో మూవీతో ప్రేక్షకుల్ని పలకరించాడు.తెలుగులో తేలిపోయింది గానీ తమిళంలో మంచి వసూళ్లు సాధిస్తోంది. ఇప్పుడు తన చిత్రానికి వచ్చిన లాభాల నుంచి ఏకంగా రూ. 10 కోట్లని సూర్య దానం చేశాడు.రెట్రో సినిమాలో సూర్య హీరోగా నటించాడు. ఇతడికి చెందిన 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. తాజాగా రూ. 104 కోట్ల మేర గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే లాభాలు రావడంతో హీరో కమ్ నిర్మాత అయిన సూర్య ఫుల్ హ్యాపీ ?అయిపోయాడు. తనకు చెందిన అగరం ఫౌండేషన్ కి రూ. 10 కోట్లు దానం చేశాడు. ఈ మేరకు నిర్వహకులకు చెక్ అందజేశాడు. 2006లో అగరం ఫౌండేషన్ ని సూర్యనే స్థాపించాడు. తమిళనాడులో చదివించే స్థోమత లేని చాలామంది పిల్లలని చదివించడమే ఈ సంస్థ ఉద్దేశం. ఇప్పటికే చాలామంది అగరం ద్వారా చదువుకుని ప్రయోజకులు అయ్యారు.

## నేను మారాను..నమ్మండి



ప్రజా గొంతుక డెస్క్ కూటమి పాలన చూసి తాను మారిపోయానని తాను అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కష్టపడి పని చేసిన కార్యకర్తలను ఉన్నత స్థానంలో కూర్చోబెడతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని తాను ఎక్కడికి వెళ్లినా తండోపతండాలుగా ప్రజలు వస్తున్నారని అదే ప్రభుత్వంపై వ్యతిరేకతకు సంకేతమని చెప్పుకొచ్చారు.

## గాంధీ అహింసా సిద్ధాంతం వల్లనే మనకీ గతి



ప్రజా గొంతుక డెస్క్ మహాత్మా గాంధీ చూపించిన అహింసా సిద్దాంతం వల్లనే మనకు ఈ గతి పట్టిందని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా గాంధీ సిద్ధాంతంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## తల్లికి వందనంపై ప్రభుత్వం కీలక నిర్ణయం..




ప్రజా గొంతుక డెస్క్ ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా ఈ పథకం అమలుపై క్లారిటీ ఇచ్చారు. అయితే వీటిని ఒక విడతలోనే అమలు చేస్తారా లేదా రెండు విడతలుగా అమలు చేస్తారా అని దాని మీద ఇంకా చర్చ కొనసాగుతుంది. అయితే ప్రస్తుతం తల్లికి వందనం పథకం అమలులో కొన్ని నిబంధనలు ఖరారు అయినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తల్లికి వందనం పై కసరత్తు మొదలు పెట్టింది. ఈ పథకంపై బడ్జెట్లో కూడా నిధులను కేటాయించడం జరిగింది.ప్రభుత్వం%ఎ% హామీ ఇచ్చిన విధంగా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి కూడా 15000 చొప్పున ఇస్తామని ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించడం జరిగింది. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు కీలకము కానున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే పలు సార్లు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు.జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎస్పీ కార్యాలయం సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు. ఈజీ మనీకి అలవాటు పడి ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్,లోన్ యాప్ ల వలలో చిక్కుకొని యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు,గేములు,పేకాట,స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్,రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు.మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు,గేములకు బానిసలుగా మారారని తెలిపారు.యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు,పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు.ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి.మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో, జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు.కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు.ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ,నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# భారత సాయుధ దళాల పనితీరును చూస్తుంటే గర్వంగా ఉంది

పహల్గం ఉగ్రదాడితో దేశం మొత్తం కన్నీళ్లు కార్చింది దేశ రక్షణలో సైనికులది వెలకట్టలేని పాత్ర రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుగుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. పహల్గం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశ మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు. ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో తమదైన శైలిలో దాడులకు పాల్పడడానికి చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని ఆయన చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాటపటిమా దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

# గ్రామ దేవత ఇంజమ్మ అవ్వను దర్శించుకున్న ఎమ్మెల్యే...

బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 7( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఇందుహిసి గ్రామంలోని గ్రామదేవత ఇంజమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది.ఎమ్మెల్యే గ్రామ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది.గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం ఉంది. గ్రామదేవత ఇంజమ్మ అవ్వ ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిన్ను నూరేళ్లు జీవించాలనిమనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు బస్వరాజ్ గౌడ, రామకృష్ణ నాయుడు, తిమ్మప్ప మహబూబ్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

ప్రజా గొంతుక మే 7 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన మరియు దేవాలయ 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.దేవరకొండ పట్టణంలో 50కోట్ల రూపాయలతో ప్రతి వాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తీసుకోవస్తా అని అన్నారు.నియోజక వర్గంలో ఉన్న రైతాంగానికి ప్రతి సెంటుగుంటకు సాగు నీరు అందిస్తా.అనంతరం ఆలయ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, %ూాజం% చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ కౌన్సిలర్ జయ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ నారాయణ,యువ నాయకులు సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మన్యం వీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిధం..

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 7 (ప్రజా గొంతుక):

మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు వందో వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జోగులమ్మ గద్వాల జిల్లా కేంద్రంలో ఆయనస్థూపందగ్గరపూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూభారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా ఎదిగిన అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధు డు. కేవలం 27 ఏళ్ళవయసులోనే నిరక్షరా స్యులు, నిరుపేదలు, అమాయ కులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్య మనే మహా శక్తిని ఢీకొన్నారు.బ్రిటిష్ వారు దేశంలోని అన్ని వర్గాల ప్రజలను వేధించారు.ముఖ్యంగా గిరిజనుల హక్కులని కాల రాశారు. అల్లూరి సీతారామ రాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించారు.అల్లూరి దాటికి తట్టుకోలేక బ్రిటిష్ వారు 1924 ఏప్రిల్ 17 న మన్యా నికి కలెక్టరు (స్పెషల్ కమిషనర్)గా రూథర్‌ఫర్డ్ను యమించారు.ప్రభుత్వాధికారులను, పోలీసులను ముప్పుతిప్పలు పెట్టేవాడు. ఆహార ధాన్యాలు కొల్లగొట్టేవాడు. విప్లవ ద్రోహులను దారుణంగా శిక్షించే వాడు. అతనికి ప్రాణభయం లేదు.సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు స్వాతంత్రం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వీరెల్లి దాన య్య, రామకృష్ణ, కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# చేతులెత్తేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజల భవిష్యత్తుపై ప్రభుత్వం విరమణ?

"పదవి వద్దని రాజీనామా చేయాలి!" బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్


షాద్ నగర్/ ప్రజా గొంతుక:



"నా వల్ల అయిపోలేదు..." ౦ రాష్ట్ర ప్రజలకు ఈ మాటలు తేలిగ్గా చెప్పగలిగిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఏ మాత్రం నైతికత ఉన్నా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి. ప్రజల నమ్మకాన్ని ధ్వంసం చేసిన నేతగా రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు ఇక భరించలేరు. బీజేపీ యువ నేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ చేసిన విమర్శలు ప్రభుత్వం మీద ఘాటు విమర్శల వర్షంగా మారాయి.చీకటి తెలంగాణకు నిదర్శనమవుతోంది %-% విద్యుత్ సంక్షోభం ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టింది.రైతులు తమ ధాన్యం అమ్ముకునేందుకు నిలవలేని పరిస్థితి %-% కొనుగోలు కేంద్రాల గందరగోళం వల్ల పంటలు నేలకే.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కులు ప్రభుత్వం దొరల నిర్ణయాలకు బలి.ఉద్యోగ నియామకాల్లో వాయిదా.. ఆర్థిక విధ్వంసం.. హామీల అమలులో మోసం.ప్రభుత్వ పాలన ఓడిపోయిందని సాక్షాత్తు సీఎం స్వయంగా అంగీకరించడమే తాను అపరాధిగా నిలబడినట్లని పసుపుల ప్రశాంత్ స్పష్టం చేశారు. "ఇవన్నీ చూస్తే.. ఇది ప్రజల పాలనా? లేక పార్టీ అధికారంలోకి రావడానికే అయిన అబద్ధ హామీల ప్రదర్శనా?" అని మండిపడ్డారు."తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం బీజేపీ పోరాటం ముమ్మరంగా సాగుతుంది. అవసరమైతే బీజేపీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నయి మార్గంలో నడిపిస్తుంది," అని పసుపుల ప్రశాంత్ గళమెత్తారు.ఇక రేవంత్ రెడ్డి పదవిలో కొనసాగడం అనైతికం %-% రాజీనామా ఒక్కటే ప్రజల పక్షాన సరైన చర్య!

# గ్రామదేవతల ఉత్సవాల్లో పాల్గొన్న...

ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 7 (ప్రజా గుండుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని అమర వాయి గ్రా మంలో శ్రీశ్రీశ్రీ సవారమ్మ మరియు కర్రెమ్మ అవ్వ గ్రామ దేవతల (దేవర) ఉత్సవాల సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గ్రామ దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ శాలువా తో ఘనంగా సత్కరించారు.అనంతరం మండల అధ్యక్షులు విష్ణు నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, నెట్టెంపాడు గోవింద్, కార్తీక్,నాగరాజు,ప్రేమ్ రాజ్, మునెప్ప, నర్సింహులు, దొడ్డన్న, గొర్ల తిమ్మప్ప, భూపతి నాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సాయుధ దళాల పనితీరును చూస్తుంటే గర్వంగాఉంది.టీజేఎంయుమాజీజాయింట్సెక్రెటరీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పహల్గం ఉగ్రదాడితో దేశం మొత్తం కన్నీళ్లు కార్చింది.దేశ రక్షణలో సైనికులది వెలకట్టలేని పాత్ర.ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుపుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని టీజేఎంయు మాజీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ వలబోజు సుదర్శన చారి అభిప్రాయపడ్డారు. పహల్గం ఉగ్రదాడితో అమాయక హిందువులను కాల్చి చంపడం తో,ఆ బాధతో భారతదేశం మొత్తం కన్నీరు పెట్టిందని గుర్తు చేశారు.ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో తమదైన శైలిలో దాడులకు చేయడాన్ని చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని ఆయన చెప్పారు.నాటి నుంచి నేటి వరకు దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాటపటిమా దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు టీ.జే.ఎం.యు మాజీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ సుదర్శన చారి పేర్కొన్నారు.

# పహాల్గాం ఉగ్రదాడిపై ప్రతీకార చర్య: ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మెరుపు దాడులు

"ఇది నయా భారత్ ఉగ్రవాదానికి దీటైన సమాధానం ఇచ్చే భారత్"
బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్



ప్రజా గొంతుక /షాద్ నగర్ /జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాం ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడికి భారత్ ఘాటైన ప్రతీకార చర్య చేపట్టింది. భారత సైన్యం "ఆపరేషన్ సిందూర్" పేరుతో రాత్రిపూట పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకే)లోని పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించింది.ఈ దాడుల్లో ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా నాశనం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానానికి ఇది గట్టి హెచ్చరికగా మారింది.ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటే లిలి ష్ మాట్లాడుతూ, "భారత్ తో పెట్టుకుంటే పాకిస్తాన్ నేల మట్టం అవుతుంది. ఇది కొత్త భారత్! ఉగ్రవాదాన్ని సహించదగిన స్థితిలో లేదు. ఈ చర్యకు కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం" అన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలు భారత సైన్యం ధైర్యాన్ని ప్రశంసిస్తూ, వీర జవాన్లకు సలాం అర్పిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోంది

ప్రజా గొంతుక మే 7 డివిజన్ ప్రతినిధి సిరం దాచు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండమండలంలోని శక్ర తండాలో 10లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మరియు మైనంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, %ళూాజం% చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిడిఓ డానియల్, స్పెషల్ ఆఫీసర్ శంకర్,మాజీ సర్పంచులు పాండు నాయక్,ఆంజనేయులు,శ్రీను నాయక్,శంసిర్ ఆలీ, లక్ష్మణ్ నాయక్,అంజయ్య,వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "దెబ్బకి దెబ్బ తీసిన నా భారత సైనికులకు ఘన అభినందనలు!"

బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో:




ఉగ్రవాదంపై భారత్ గట్టి మెసేజ్ ఇచ్చింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులకు ఘాటుగా బదులిచ్చింది. రాత్రి విధ్వంసాత్మకంగా అమలైన ఆపరేషన్ 'సింధూర్' ద్వారా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సహా పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద శిబిరాలు నాశనం చేయడం, దేశ ప్రజల్లో గర్వం, ఉత్సాహం కలిగించింది.ఈ సందర్భంగా బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య స్పందిస్తూ"మన దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన భారత ఆర్మీ జవాన్లకు హృదయ పూర్వక సెల్యూట్. మన సైన్యం తలుచుకుంటే చాలు,పాక్ గగుర్పాటుతో కుదిపిపోతుంది. ఇదే నయా భారత్ శక్తి!" అన్నారు.భారత మౌనం బలహీనత కాదు,సహనం మాత్రమే. దాని మీద దాటిన వారిని మట్టిలో కలపడం నయా భారత్ విధానం.పహల్గాం దాడి మాదిరిగా మరోసారి ఎవరైనా ప్రయత్నిస్తే %–% ఈసారి బంగాళాఖాతంలో కొట్టే తుపాను లా విరుచుకుపడుతుంది భారత్."మోదీ లాంటి ధైర్యవంతుడి నాయకత్వంలో ఉన్న భారత్‌ను నొప్పించగల సామర్థ్యం ఎవరికి లేదు. దేశ శత్రువులకు ఇది గట్టి హెచ్చరిక. భారత్ మీద కన్నేసిన ప్రతీ శత్రువు ఆ కన్ను కోల్పోవడం ఖాయం!" అని బాబయ్య స్పష్టం చేశారు.దేశ భద్రతపై దాడి అంటే %–% అది భారత ప్రజల గుండెల్లో నిప్పు పెడతుంది. ఆ అగ్నిని ఆర్పడం ఎవరి తరం కాదని%ొ% మన సైన్యం మరోసారి నిరూపించింది.

# "దేశ సమగ్రత కోసం జరిగే యుద్ధంలో మేము మీ వెంటే!"

ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దేశ భద్రత, సమగ్రత కోసం సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ యుద్ధానికి మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. దేశ శాంతి, సామరస్యాన్ని కాపాడే విషయంలో తాము ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వానికి తోడుగా ఉంటామని చెప్పారు. పాకిస్తాన్‌పై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పరాక్రమానికి కోట్లాది భారతీయుల మద్దతు ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే సంఘీభావం ప్రకటించారని ఎమ్మెల్యే వంశీకృష్ణ గుర్తు చేశారు. "రాజకీయంగా తేడాలున్నా, దేశ రక్షణ విషయంలో మనమంతా ఒక్కటే," అంటూ ఆయన స్పష్టం చేశారు. భారత సైనికులు ప్రదర్శించిన సాహసం, కట్టుబాటు ప్రశంసనీయమని అభినందిస్తూ, దేశ సమగ్రత కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో భాగస్వామిగా ఉంటుందని ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్..నా మనసులో తడిచిన కన్నీటి బాట

– పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వ్యాపారవేత్త భార్య ఐషాన్య భావోద్వేగ వ్యాఖ్యలు షాద్ నగర్/, ప్రజా గొంతుక




పహల్గామ్ ఉగ్రదాడిలో భర్తను కోల్పోయిన ఐషాన్యకి 'ఆపరేషన్ సిందూర్' ఒక ప్రభుత్వ చర్య కాదు... అది ఆమె గుండెల్లో నిద్రపోతున్న బాధకి సమాధానం. "నా భర్త శుభమ్ ద్వివేది ప్రాణాలొదిలి ఏడాదైపోయింది. ఆయన లేకుండా ప్రతి రోజూ నరకం జీవిస్తున్నాను. కానీ... ఈ రోజు ఆయన ఆత్మకు నిజమైన శాంతి లభించిందని నమ్ముతున్నాను" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు ఆమె.ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం మెరుపుదాడులతో ప్రతీకారం తీర్చిన వేళ... ఐషాన్య హృదయాన్ని తాకేలా స్పందించారు."నాకు ఇది ప్రతీకారం కాదు... నా భర్తకు అంకితమైన నివాళి. మోదీ సార్‌కి కృతజ్ఞతలు చెప్పడానికే ఈ మాటలు. మనం మౌనంగా ఉన్నామని అర్థం బలహీనత కాదని ఈ దేశ శత్రువులకు తెలిపే సమయం ఇదే" అని చెప్పారు."నా సిందూరం పోయింది. కానీ ఆ పేరు మీదే శత్రువులపై సింధూరంగా మారి బదులు తీర్చిన భారత ఆర్మీకి నా సెల్యూట్. నా భర్తతో పాటు మరెన్నో ఇళ్లలో సంతోషం చచ్చిపోయింది. కానీ ఈ ఆపరేషన్... ఆ హింసకు సరైన సమాధానమిచ్చింది" అని ఉద్వేగభరితంగా అన్నారు.భారత భద్రత దళాల ధైర్యాన్ని కొనియాడిన ఐషాన్య.'ఈ చర్యలు తక్షణమే భర్తను తిరిగి తెచ్చేయవు. కానీ దేశానికి న్యాయం జరిగిందన్న తృప్తిని ఇస్తాయి. నాకు తెలిసిన ప్రతి అమాయకుడి మరణానికి భారత్ ఇప్పుడు బదులిస్తోంది. మోదీ గారికి, మన సైన్యానికి ప్రతి భారత మహిళ రుణపడి ఉంటుంది" అని తలదించుకున్నారు.ఇలాంటివే అవసరం... మాటలకు కాదు, చర్యలకు విలువ ఉండే దేశం కావాలని కోరుకున్నాం. ఈ రోజు నేను గర్వంగా అనిపించుకుంటున్నాను %–% నా భర్త దేశానికి అర్పించాను... భారత భద్రత దళాలు నాకు గౌరవాన్ని ఇచ్చాయి."

# చర్ల మండలంలో ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి. స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ చర్ల మండల ప్రాంత విశ్వబ్రాహ్మణులు, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ స్వర్ణకార సంఘ నాయకులు పాల్గొని చర్ల మండలంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం విశ్వబ్రాహ్మణులందరూ కలిసికట్టుగా ఉండి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ సీనియర్ నాయకులు వలబోజు లక్ష్మణాచారి.గడ్డం మోహనా చారి.వలబోజు సుదర్శన చారి.తంగళ్ళపల్లి వెంకట నాగచారి. ముత్తారం శ్రీనివాసచారి.తంగళ్ళపల్లి రమణాచారి.తంగళ్ళపల్లి శంకరాచారి.గట్టె పల్లి వంశీకృష్ణ.బెజ్జంకి మనోహరచారి.బెజ్జంకి శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
గురువారం 08 మే 2025



# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి...

గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 7(ప్రజా గొంతుక):

గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు నేడు బైకులను ఎల్లోరాలను తనిఖీ చేయడం తోపాటు టు వీలర్ అయిన ఫోర్ వీలర్ అయిన బండికి సంబంధిం చిన పేపర్లు ఆర్సీలు కంపల్సరీ ఉండాలిఅదేవిధంగా నంబర్ ప్లేట్లు హెల్మెట్లు ప్రతి ఒకరు పాటించాలి అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎస్సై బాలచంద్రుడు టాపిక్స్ రూల్స్ కౌన్సెలింగ్ ద్వారా సహా వివరంగా వాహనదారులకు వివరించారు.తదుపరి సురక్షిత ప్రయా ణం చేయాలంటే ఇవన్నీ కంపల్సరీ పాటించాలి అని అన్నారు.

# కార్మికసమస్యలుపరిష్కరించాలనిఏఐటీయూసీ డిమాండ్


ప్రజా గొంతుక న్యూస్ మే 7 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా వీకే వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) శ్రీకాంత్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోని కార్మికుల సమస్యలపై పిట్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించిన పలు అంశాలను డీజీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, తీవ్రమైన వేసవి దృష్ట్యా వర్క్‌షాప్‌లో సౌకర్యాలు మెరుగుపరిచే వరకు కార్మికులకు ప్రీ-షిఫ్ట్ ఇవ్వాలని, కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, వర్క్‌షాప్‌లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక కార్మికులతోనే టెండల్ మరియు టెండాల్ సూపర్వైజర్ ఖాళీలను భర్తీ చేయాలని, అదే పద్ధతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న టెండల్ పోస్టులను భర్తీ చేసి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వేసవిలో వర్క్‌షాప్ నుండి సత్తుపల్లి వెళ్లే కార్మికుల కోసం ఏసీ సౌకర్యం ఉన్న వాహనాన్ని ఏర్పాటు చేయాలని, బైక్ స్టాండ్ సౌకర్యం కల్పించాలని, గుండె జబ్బులు , వివిధ ఆరోగ్య కారణాల వల్ల శాస్త్ర చికిత్సలు జరిగి సర్వీస్ దగ్గరపడి విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్ఫెస్ గా మారి వయోభారంతో పనులు చేసుకుంటున్న సీనియర్ కార్మికుల మీద పని భారం తగ్గించాలని బరువు గల వస్తువులు ఎత్తడానికి ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి నెల సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, క్యాంటీన్ సౌకర్యాన్ని క్యాంటీన్ కార్మికులకు, అప్రెంటిస్‌లకు మరియు డీఎల్ఆర్ కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కొత్త క్యాంటీన్‌ను నిర్మించి అక్కడి నుంచే జీఎం ఆఫీస్, ఆర్‌సీహెచ్‌పీ, ఎస్%డ%పీసీ తదితర విభాగాలకు ఆహారం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు డీజీఎంకు మెమొరాండం అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం శ్రీకాంత్ తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పిట్ కమిటీ సభ్యులు ఆది రాజేందర్, కరుణాకర్, గౌరీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు
త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం : ఎమ్మెల్యే కూనంనేని



ప్రజా గొంతుక న్యూస్ మే 8 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం ) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో నీటి సమస్య పరిస్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఎఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిస్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిస్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిస్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

# డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకే కేటాయించాలి.

ఇండ్లు ఉన్న వాళ్ళ ను జాబితా నుండి తొలగించాలి
బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి కుమార్ సారధ్యంలో మున్సిపల్ కమిషనర్ రాజుకి డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లపై వినతి పత్రం అందజేసినారు అనంతనం వారు మాట్లాడుతూ అవకతవకలను సరిచేసి అసలైన లబ్ధిదారులకు అందజేయాలని,ఇట్టి జాబితా లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కలెక్టర్ , ఆర్డిఓ ఎమ్మార్వో పర్యవేక్షణలో గుర్తించిన అర్హుల పేర్లు కొత్త జాబితాలో లేకపోవడం ఆందోళన చెందుతున్నారని సొంత ఇండ్లు ఉన్న వారికి కేటాయించడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోని వాళ్లను కాంగ్రెస్ నాయకుల స్వలాభం కోసం వారి కార్యకర్తలను జాబితాలో చేర్చడం సమంజసం కాదని.ఇట్టి విషయంపై తగు విచారణ జరిపి పున: పరిశీలించి అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరడమైనదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు రామిడి లక్ష్మి కాంత్ ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53 వర్ధంతి

**- కర్క నాగరాజు ప్రజా గొంతుక కూకట్ పల్లి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2వ ముఖ్యమంత్రి, మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53 వ వర్ధంతి ని పురస్కరించుకొని బుధవారం గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డు లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దళిత నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత కర్క పెంటయ్య విచ్చేసి సంజీవయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దామోదరం సంజీవయ్య కర్నూల్ జిల్లా లో ని మారు మూల గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి నిరాడంబరంగా అత్యంత సామాన్య జీవితాన్ని కొనసాగించార ని వారు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని వారు తెలిపారు. దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా అన్నారు.38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క దాకయ్య, కాంగ్రెస్ నాయకులు జి.రాజు, బీజేపీ నాయకులు శివరాజ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు కర్క మహేష్,కార్మిక నాయకులు జగన్, శివ, బొమ్మర్ది దశరథ్, సతీష్ రెడ్డి,సింహాచలం, భరత్,పాషా తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో అవినీతి గుట్టు రట్టు

## ఉద్యోగాల పేరుతో దందా చేసిన డ్రైవర్ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ మే 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అవినీతికి పాల్పడుతున్న ఒక వ్యక్తిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. సింగరేణి విజిలెన్స్ విభాగం అందించిన ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన అధికారులు, మంగళవారం సింగరేణి మెయిన్ వర్క్‌షాప్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న అన్నబోయిన రాజేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, డ్రైవర్ రాజేశ్వరరావు సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పిస్తానని, అలాగే బదిలీలు చేయిస్తానని, మెడికల్ అన్‌ఫిట్ చేయిస్తానని నమ్మబలుకుతూ గత మూడేళ్లుగా ఒక పెద్ద దందాకు తెరలేపాడు. ఈ మోసాల కారణంగా ఎంతోమంది బాధితులు తీవ్రంగా నష్టపోయారని, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రాజేశ్వరరావు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశాడని ఆయన వెల్లడించారు.విచారణలో భాగంగా, రాజేశ్వరరావు బ్యాంకు ఖాతాల్లో దాదాపు రూ. 75 లక్షలకు పైగా లావాదేవీలు జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఒక డ్రైవర్‌కు ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఎలా వచ్చిందనే కోణంలో అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా, రాజేశ్వరరావు జనవరి చివరి వారం నుండి విధులకు హాజరు కావడం లేదని కూడా అధికారులు గుర్తించారు.రామవరంలోని రాజేశ్వరరావు నివాసం నుండి అతన్ని అరెస్ట్ చేసిన అనంతరం, వరంగల్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ దందాలో రాజేశ్వరరావుతో పాటు ఒక ముఠా కూడా ఉండవచ్చని ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దిశగా విచారణ కొనసాగుతోంది. ఒక డ్రైవర్ ఒంటరిగా ఇంత పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడటం సాధ్యం కాదని భావిస్తున్న అధికారులు, అతని వెనుక ఎవరైనా అధికారులు లేదా ఇతరులు ఉన్నారా అనే కోణంలో కూపీ లాగుతున్నారు. విచారణ పూర్తయిన తర్వాత మరికొంతమంది పేర్లు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ అరెస్ట్‌తో సింగరేణిలోని అవినీతి సామ్రాజ్యంలో ఒక పెద్ద కుదుపు వచ్చినట్లయింది. సింగరేణిలో జరుగుతున్న అవినీతిని వెలుగులోకి తేవడమే కాకుండా, బాధితులకు న్యాయం జరుగుతుందనే ఆశను కలిగిస్తుంది. ఏసీబీ యొక్క ఈ చర్య నిజాయితీపరులైన ఉద్యోగులకు మరియు ప్రజలకు ఒక భరోసానిస్తుంది.

# రైతులకు భూసార పరీక్షలతో సత్ఫలితాలు

డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బిసిఐ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్





కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బిసిఐ ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ క్షేత్ర పరీక్షకులు అజయ్, మహేందర్ లు మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులు ఏ పంటలు వేసుకోవాలో, సాగుకు ఎరువులు ఏ మోతాదులో వేసుకోవాలో, అక్కడి ప్రాంత భూముల్లో ఏ ఏ పోషకాలు ఉన్నాయో రైతులకు తెలపడం జరిగింది. నేల స్వభావం తెలవకుండా రైతులు ఎన్ని ఎరువులు వేసిన ఫలితం ఉండదని, భూమి ఆరోగ్యంగా ఉండి తగిన పోషకాలు ఉంటేనే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసిఐ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/మల్దకల్



ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాదామి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఇల్లూరు నాగరాజు ఆధ్వర్యంలో అర్చకులు రవి అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన నివేదన మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# పసుపు బియ్యంతో కన్యకాపరమేశ్వరి చిత్రం వేసిన రామకోటి రామరాజు


అద్భుత చిత్రం అని భక్తుల అభినందనలు




కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా పసుపు బియ్యాన్ని ఉపయోగించి భారీ కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని చిత్రించి తన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి సేవించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. నాలో ఉన్న కళకు పదునుపెట్టి ఎన్నో భవంతుని ప్రతిరూపాలు చిత్రించానన్నారు. కన్యాకాపరమేశ్వరి జీవిత చరిత్రను అందరు తెలుసుకోవాలన్నారు. వైష్యుల కుల దైవం. కన్యకా పరమేశ్వరి అన్నారు.

# గ్రామదేవతల ఉత్సవాల్లో పాల్గొన్న ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/మల్దకల్



మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సవారమ్మ మరియు కర్రెమ్మ అవ్వ గ్రామ దేవతల (దేవర) ఉత్సవాల సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గారు గ్రామ దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు మరియు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు విష్ణు నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, నెట్టెంపాడు గోవింద్, కార్తీక్,నాగరాజు,ప్రేమ్ రాజ్, మునెప్ప, నర్సింహులు, దొడ్డన్న, గొర్ల తిమ్మప్ప, భూపతి నాయుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌పై దాడి కాదు.. యుద్ధం చేయాలి

సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ ఇ.శ్రీను నాయక్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దాష్టీకానికి ప్రతీకారంగా.. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట ఉగ్రవాదుల్ని చావుదెబ్బ కొట్టిందని సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ ఇ.శ్రీను నాయక్ అన్నారు.కుటుంబంతో కలిసి సరదాగా గడుపుదామని వెళ్లిన వారిని హిందువులో కాదో నిర్ధారించుకుని మరీ చంపినందుకు ఉగ్రవాదులకు దక్కిన ప్రతిఫలమిది అన్నారు. పహల్గామ్ దాడి జరిగిన రోజే.. భారతీయుల్ని చంపిన టెర్రరిస్టుల్ని వదలబోనని మోదీ సంకల్పం చేశారని, నేడు దానిని నెరవేర్చారని అన్నారు. దాడి సమయంలో ఒక మహిళ తన భర్తను చంపవద్దని ఉగ్రవాదిని ప్రాధేయపడగా.. "వెళ్లి మీ మోడీకి చెప్పుకో" అని అన్న విషయాన్ని గుర్తు చేశారు. మోడీకి చెప్తే వచ్చే రిజల్ట్ అని ఇప్పుడు చూపించారన్నారు. హిందూ మహిళల బొట్టు తీసేస్తే రియాక్షన్ ఎలా ఉంటుందో ఇది జస్ట్ ఎగ్జాంపుల్ మాత్రమేనన్నారు.భారత సైన్యం చేసిన మెరుపు దాడులపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నా.. ఇలాంటి సమయంలో కేవలం దాడులు మాత్రమే చేస్తే సరిపోదన్నారు. పాకిస్థాన్ ఒక టెర్రరిజం ఫ్యాక్టరీ అని.. పాక్ పై యుద్ధం చేసి మొత్తాన్నీ ఖతం చేయాలని మోడీకి విజ్ఞప్తి చేశారు. పాక్ నలుమూలల నుంచి టెర్రరిస్టులు తయారవుతున్నారని, ఈ విషయంపై మోడీ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ ఇ.శ్రీను నాయక్ కోరారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్,(మే7) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని అలంకార్ రోడ్డులో సూర్యాపేట పట్టణ స్వర్ణకారులు సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 18వ ఆరాధన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కా లజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు.వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంలో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఆనాడే బ్రహ్మంగారు చెప్పారని అంటూ ప్రజలు నేటికీ గుర్తు తెచ్చుకుంటారని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఆయన బోధనలు మార్గదర్శనమని అన్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తొగిటి మురళీ, పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణాచారి,రాష్ట్ర సలహాదారులు నారాయణదాసు రామాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాణాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అనుముల బ్రహ్మాచారి, నాయకులు తాడూరి నరసింహచారి, తంగేళ్లపల్లి నరసింహచారి, తొగిటి భార్గవాచారి, దాసోజు సుధాకర్, వుల్లి సుధాకర్, కందుకూరి రమేష్, భాస్కరాచారి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా సదస్సును జయప్రదం చేయండి

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ,భూ పోరాటాలు నడిపిన అమలజీవి అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఈనెల 12వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చౌటుప్పల ప్రాంతంలో సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.ఇండ్లు,ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు. అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య వర్ధంతి సందర్భంగా భూమి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాలకుల వైఖరి పై సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాష్ట్ర,జిల్లా నాయకత్వము పాల్గొంటున్నారని ఈ సదస్సులో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఇంకా ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య,జిల్లా కమిటీ సభ్యులు బొయ యాదయ్య, మానే సాలయ్య,రాపోతు పద్మ,మండల ఉపాధ్యక్షులు మీసాల శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి చింతల సుదర్శన్,మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద నేడు స్వామివారి 332వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం వీర బ్రహ్మంగారి కమిటీ చైర్మన్ పసునూరి బిక్షపతి చారి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , శీను నాయక్, భూపాల్ రెడ్డి, డిప్లాల్ చౌహాన్ సిద్దాల భారత్, వీర రాఘవరెడ్డి , విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రాగి ఫణి అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి వల్లోజు బ్రహ్మాచారి, దయానంద చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక
గురువారం 08 మే 2025

# ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం

## చేయాలి,ఉగ్రవాదులను తుద ముట్టించాలి

ప్రజా గొంతుక/ బంజారాహిల్స్ /మే/ 7



అమాయకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల శిబిరాలపై మన రక్షణ దళాలు చేపట్టిన చర్యల కు సెల్యూట్‌లిఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన ముష్కరుల నిర్మూలన చర్యలు దిగ్విజయంగా ముగియాలిలిరాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుంది-వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు.

# టిడిపి మండల కమిటీలు ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఐదు మండలాలలో మండలాల కమిటీలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు శ్రీ రాపూర్ నర్సింహులు పాల్గొన్నారు. అనుబంధ సంఘ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మునుగోడు బొడ్డుపల్లి సత్తయ్య పందుల రాములు ఆరోగ్యం చండూరు మండల పార్లమెంటు కమిటీ సభ్యులు ఎంపీ షరీఫ్ లింగయ్య నాంపల్లి మండలం అధ్యక్షులు పార్వతమ్మ మహేష్ నరేష్ గట్టుప్పల మండల పార్టీ అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య కార్యదర్శి ఎండి పాష చౌటుప్పల్ మండల కార్య నిర్వావాహక కార్యదర్శి తడక కోటేశ్వర్ అల్లాపూర్ గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఓ అద్భుతం

భారత్ బలగాలను చూసి దేశం గర్విస్తుందన్న
భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



పాకిస్తాన్ లో భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ భారతీయుడిగా నేను గర్వపడుతున్నానని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదం మరియు ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా ఏ దేశంలో ఉన్నా ప్రపంచానికి హానికరమే అన్నారు. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో అందరు బాగా స్వాములు కావాలాన్నారు.

# భారత ఆర్మీకి అభినందనలు తెలిపిన బిజెపి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారత హిందూ పౌరులను పహాల్గాం లో ఉగ్రవాదులు 26 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్లోని 8 ఉగ్రవాద శిబిరాలను లేపివేసిన భారత ఆర్మీకి చౌటుప్పల భారతీయ జనతా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తూ బానాసంచ కాలవటమైనది. పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేయడమైనది. దేశం గర్విస్తుంది దేశ పౌరులంతా మీ త్రివిధ దళాల సైన్యనికి అండగా ఉంటారు. లక్షలాది మంది హిందు మహిళలను చెరచి పిల్లలను యువకులను నిర్దాక్షణంగా చంపి పాకిస్తాన్లో 33 శాతం ఉన్న హిందువులు నేడు కేవలం ఒక శాతానికి పడిపోయిన పరిస్థితి చూస్తే అక్కడ హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది అందుకే పాకిస్తాన్ భారత్ వైపు చూడకుండా చుక్కలు చూపించాలి.పాకిస్తాన్ ను మూడు ముక్కలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆశిస్తున్నది.దశాబ్దాల తరబడి పాకిస్తాన్,బంగ్లాదేశ్ నుండి చోరబాటుదారులు భారత్ లో కి వచ్చి అంతర్గత%శీ%గా అనేక రాష్ట్రాల్లో హిందువుల పై దాడులు చేస్తున్నారు. ఇదే అదనుగా భారతలో అక్రమ చొరబాటు దారులని వేరువేయాలని ప్రపంచానికి ఉగ్రవాదాన్ని,తీవ్రవాదాన్ని తయారుచేసి అందిస్తున్న ఈ పాకిస్తాన్ ని ప్రపంచ పటంలో లేకుండా చేయాలని సైన్యాన్ని వేడుకుంటున్నాం.నరేంద్రమోడీ సారధ్యంలో ఈ దేశం కోసం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేసి సఫలీకృతులైనారు. ఇదే అదనుగా పాకిస్తాన్ పై యుద్ధం చేయవలసిందే సమీపంలో భారత్ వైపు ఏ దేశం చూడకుండా జవాబు ఇవ్వాలి పాకిస్తాన్ ఉగ్రవాదుల పాపాలు పండినవి.మూల్యం చెల్లించక తప్పదు భారత్కు అనుకూలంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భానాసంచా కాల్చిడమైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు,బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, చినుకుని మల్లేష్ యాదవ్, ఉడుగువెంకటేశం గౌడ్, మునగాల తిరుపతిరెడ్డి,మన్నె ప్రతాపరెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,ఉబ్బు బుచ్చయ్య,కట్ట కృష్ణ,రాధారం సత్తయ్య,కాసుల వెంకటేశం గౌడ్,వనం ధనుంజయ,గోషిక పురుషోత్తం,అల్మాస్ పేట గౌతమ్,ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్ బాబు కుమార్,సప్పిడి లింగారెడ్డి, బడుగు కృష్ణ,ఉప్పు ఆంజనేయులు,పోలోజు భాస్కరాచారి,జాల మల్లేష్ యాదవ్,పిశాటి దామోదర్ రెడ్డి,తాటి శ్రీనివాస్ సత్తయ్య, సపిడి లింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది

మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు .......
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లడక బజారు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రేమానురాగాలకు ప్రతి కైనా అమ్మాయి పుట్టడం వలన తల్లిదండ్రులను షేక్ సుభాని కరిష్మా లను సన్మానించి స్వీట్ బాక్సు సాల్వాతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిర మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టటం అదృష్టమని మా ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సి డి పి ఓ బాల త్రిపుర సుందరి సూపర్వైజర్లు కె జ్యోతి కుమారి టి సుజాత కుమారి పి అన్నపూర్ణ జె సత్యవతి వార్డు ఆఫీసర్ షేక్ గౌషాబేగం ఆశ వర్కర్ ముంతాజ్ ఏఎన్ఎం వై లక్ష్మి హెల్త్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి లంకా కొండయ్య మరియు వారి కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# మే 9న జరిగే భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి వర్ధంతి సభలను జయప్రదం చేయండి

ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న
జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ప్రజా గొంతుక న్యూస్,(మే7) సూర్యాపేట:



తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చిన్న వయసులో భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎర్రజెండా చేత పట్టుకొని పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుల్లో భీమిరెడ్డి నరసింహారెడ్డి అగ్ర గన్యుడని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు. నాగారం నుంచి రెండుసార్లు శాసనసభ్యుడిగా, మిర్యాలగూడ పార్లమెంటు నుంచి మూడుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజలు గెలిపించారని బి.ఎన్ పుట్టింది అగ్రకులంలోనైనప్పటికీ దళిత కులాలు పల్లకీలు మోసే బోయిలుగా ఉండరాదని దళిత బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. 100 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి శ్రీకారం చుట్టి 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచి 4500 మంది అమరులైన ఆ పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. వారి 17వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో బి ఎన్ విగ్రహం దగ్గర సూర్యాపేటలో బిఎన్ విగ్రహం వద్ద దాచారం ఎక్స్ రోడ్డులో బిఎన్ గారి విగ్రహం వద్ద కరివిరాల కొత్తగూడెంలో బిఎన్ విగ్రహం వద్ద తుంగతుర్తి మండల కేంద్రంలో బి ఎన్ స్థూప ఆవిష్కరణ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. తుంగతుర్తి లో జరిగే స్థూప ఆవిష్కరణ సభకు ఎం సిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సంకినేని వెంకటేశ్వరరావు, తో పాటు వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారనితెలిపారు. కావున ప్రజలు ప్రజాతంత్ర వాదులు బి.ఎన్ అభిమానులు అనుచరులు సహచరులు బహుజనులు మేధావులు అధిక సంఖ్యలో హాజరై భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు

# హస్తం వీడి కారెక్కిన పల్లె జంగయ్య గౌడ్

మాజీ మంత్రి ఆధ్వర్యంలో... పల్లె జంగయ్య గౌడ్ చేరిక
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఈ క్రమంలో, మాజీ కోఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీలో చేరారు. బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆమె సమక్షంలో జంగయ్య గౌడ్ టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం, ఆయన పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధంగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, విజయలక్ష్మి, లలిత జగన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, నర్సిరెడ్డి, మదారి రమేష్, వీర రాఘవరెడ్డి, సిద్దాల భారత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాల్లో సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు బిమహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బి ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భక్తులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య సమాజం ఔదార్యానికి, సమాజ సేవలో విశేషంగా నిలిచిన వాసవి మాత జీవితం అందరికీ ప్రేరణ అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం చైర్మన్ వేరేటి పల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్, సిద్దాల భారత్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి , ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నల్ల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు హాజరై జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం సీఐటీయు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతస్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గత వందేళ్ళ క్రితం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.జిల్లాలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె క్యాంపెయిన్ విజయవంతంగా నిర్వహించడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వాడల్లో,పని ప్రదేశాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు డి మల్లేష్, ఎండి సలీం, అవుతా సైదయ్య, సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, మల్లు గౌతమ్ రెడ్డి ,జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, నాయకులు తిప్పర్తి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విత్తనాల దుకాణాల తనిఖీ

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మే /7



జిల్లా వ్యవసాయ అధికారి మహబూబాబాద్ శ్రీమతి ఎం విజయనిర్మల , మండల వ్యవసాధికారి కేసముద్రం బి వెంకన్నతో కలిసి కేసముద్రం మండలంలోని పలు ఎరువులు, విత్తనాలు దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడు తూ, ప్రతి డీలరు విధిగా ఎరువుల రిజిస్టర్, %ూూ% స్టాక్ బ్యాలెన్స్ మరియు గోదం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని వారు కోరారు, ఎరువులకు సంబంధించిన కంపెనీ ఓ ఫామ్ లు తప్పనిసరిగా, ఎరువుల లైసెన్స్ యందు నమోదు చేసుకోవాలని వారు సూచించారు, ఎరువులకు సంబంధించిన బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వైస్లు స్టాక్ బోర్డు, విధిగా మెయింటైన్ చేయాలని వారు సూచించారు, విత్తనాల మరియు ఎరువుల, నిలువలను ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారి గారికి తెలియజేయాలని వారు సూచించారు, అలా చేయని పక్షంలో ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం, విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. విత్తనాలకు సంబంధించి, ప్రతి డీలరు కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను మెయింటైన్ చేయాలని వారు సూచించారు, ఎండలు ఎక్కువగా కొడుతున్నందున, 100 మిల్లీమీటర్ల వర్షపాతం, రెండుసార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విక్రయించాలని, వారు సూచించారు, రైతులు తొందరపడి ఎండలు అధికంగా ఉన్నప్పుడు పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేసినట్లయితే, జెన్యూ స్వచ్ఛత మరియు జర్మినేషన్ దెబ్బతిని, దిగుబడి మరియు మొలక శాతం తగ్గే అవకాశం ఉంది కాబట్టి, వంద మిల్లీమీటర్ల వర్షపాతం రెండు సార్లు పడిన తర్వాత మాత్రమే, విత్తనాలు వేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల ఎరువుల యజమానులు మరియు మండల వ్యవసాధికారి కేసముద్రం బి వెంకన్న పాల్గొన్నారు.

# షావ్ లీన్ కుంగ్-ఫు ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్

ప్రజా గొంతుక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి



స్టేషన్ ఘనపూర్ లో ఉన్నటువంటి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కరాటే సమ్మర్ క్యాంపు ప్రారంభించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఐ వేణు హాజరై మాట్లాడుతూ కరాటే అనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు అదేవిధంగా కరాటే అనేది మానసిక శారీరక దృఢత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు కరాటే తో పాటు ఆటలు నేర్చుకోవటంలో ముందంజు లో ఉండటం వల్ల చదువులో కూడా ముందస్తుగా ఉంటారని అన్నారు సమాజంలో మహిళలపై జరిగే అటువంటి అరాచకాలకు నుండి వారికి వారే రక్షించుకోవడానికి కరాటే చాలా అవసరమని అన్నారు.దీనికి నిదర్శనమే కడమంచి అక్షర నేడు కరాటే తో పాటు చదువులో కూడా నైపుణ్యత సాధించిది జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న కడమంచి అక్షర పదవ తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా లో పదోవ తరగతి లో 570/600 మార్కులతో రెండో ర్యాంకు సాధించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్టేషన్ఘనపూర్ సిఐ వేణు అన్నారు. కడమంచి అక్షర నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠాలు చదివి జిల్లాలోనే రెండవ ర్యాంకు సాధించినందున కరాటే అసోసియేషన్ తరపున సాలువతో సన్మానించి 5000 ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు,సావ్ లీన్ కుంగ్-ఫు కరాటే మాస్టర్స్ పెసరు సారయ్య,వంగ శ్రీనివాస్,గోనెల ఉపేందర్, పొదల రాజేష్,పొన్న కిషన్,శివ, మహమ్మద్ జావిద్, మహమ్మద్ రజాక్ లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకి చేయూతగా అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మే:07



గత పది సంవత్సరాలు గా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తాను సహాయం చేయ్యడమే కాకుండా తన మిత్రులు శ్రేయోభిలాషులని సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహిస్తూన్న అమీర్అలీ తన దృష్టికి వచ్చిన అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరిగింది అమీర్అలీ మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన నిరుపేద కుటుంబాలకు మన వంతు చిరు సహాయం అందించాలనే సంకల్పంతో మేము మా చేతనైన సహాయం చేస్తూమాలాంటి సేవ దృక్పథంతో స్పందించే మిత్రులు శ్రేయోభిలాషుల సహకారం కోరుతూ వాట్సాప్ స్టేటస్ పేట్టి వారు అందించే చిరు సహాయం తో అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులకు చేయూతగా అమీర్అలీ ఫౌండేషన్ తరుపున బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోగుల సందిప్ మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం అందించాలనే సంకల్పం తోరోజువారి కూలి చేసుకునే మిత్రులు వారివంతుగా వంద రూపాయలు ఇవ్వడం ఇచ్చిన ప్రతి రూపాయి అర్హులైన వారికి సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో సత్తార్ అలి, షాకిర్, ఖాధర్ ,రోషన్, పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్..

మోడీ గారు ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి.. సాయి కృష్ణారెడ్డి

బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని శ్రీవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు.ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు.అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయండి

-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



పీడిత ప్రజల ఆశాజ్యోతి అమరజీవి తూము ప్రకాశరావు సతీమణి బోనకల్ మండలం రాయన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లో గ్రామ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి, తూము ప్రకాశరావు స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. 1983వ సంవత్సరం జూన్ 27న పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నాడన్న కారణం చేత ప్రత్యర్థుల చేతిలో తూము ప్రకాశరావు హత్యకు గురయ్యారని అన్నారు. నాటి మధిర తాలుకాలో సిపిఐ బలోపేతం చేయడానికి ప్రకాశరావు ఏనలేని కృషి చేశారని అన్నారు. ఆయన మరణం అనంతరం సుశీలమ్మ కడవరకు కమ్యూనిస్టుగా నిలబడి భర్త ఆశయాలను కొనసాగించారని అన్నారు. 2006-2013వ మధ్యకాలంలో రాయన్నపేట గ్రామ సర్పంచ్గా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. 40 సంవత్సరాల క్రితం తన భర్త మరణించిన తన ఇద్దరు ఆడపిల్లలతో పాటు, కుమారుడిని తీర్చిదిద్దడంలో సఫలీకృతురాలు అయిందన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి కడవరకు కమ్యూనిస్టుగా నిలిచిన తూము సుశీలమ్మ జీవితాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి ఈ నెల 11న రాయన్నపేటలో సంస్మరణ సభను గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆత్మీయ అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ విశిష్ట అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంఎల్సీ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్రావు టిడిపి జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాధంలు పాల్గొని ప్రసంగించనున్నారని వీరితో ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యకర్తలు నాయకులు సానుభూతి పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుశీలమ్మ తనయుడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ప్రకాశరావు సోదరులు తూము కోటయ్య సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు నాయకులు తోటపల్లి ఆనందరావు వల్లెబోయిన వీరభద్రం ఏదుళ్ల సత్యం తూము గిరమ్మ మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవా సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




సత్తుపల్లి వాస్తవ్యుల శ్రీమతి కంభంపాటి భాగ్యమ్మ సంస్కరనార్థం వారి కుమార్తె మరియు అల్లుడు రేగండ్ల కొల్లయ్య అనురాధ మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు కంభంపాటి భాగ్యమ్మ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆమె లేని లోటు మరియు ఆదరణ ఓదార్పు ఇవ్వాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము కొల్లయ్య అనురాధ కంభంపాటి భాగ్యమ్మ ని స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు ఒకరోజు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర. 8328226423 9000328300.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవాలు

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్



ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య కమిటీ వారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అమ్మవారి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కమిటీ వారు తెలియజేశారు. మహిళలచే అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన నిర్వహించడం జరిగిందని , అనంతరం ప్రసాద వితరణ జరిపినారు. ఇట్టి కార్యక్రమంలో కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్త, దాచేపల్లి ప్రకాష్ గుప్త,పుప్పల కృష్ణ గుప్త,ఉప్పల కేదరీనాథ్, గజ్జల భాస్కర్ గుప్త,వీరమల్ల సత్యనారాయణ,ఈశ్వర్, సముద్రాల సత్యనారాయణ, ఇడుకుల అశోక్ గుప్త, మహిళా భక్తులు దాచేపల్లి నాగమణి,పుప్పల దీపిక, కాన్సెట్టి శ్రీదేవి,సింగిరికొండ శైలజ,దాచేపల్లి రమాదేవి, దాచేపల్లి లక్ష్మి,యమున,శోభ, పార్శి నిఖిత,వాణి,వసంత సునిత,కరుణ,నాగరాణి,పెద్ది స్వాతి పాల్గొన్నారు సుధాకర శర్మ,కిషోర్ శర్మలచే పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.



# చందానగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో ఆర్య వైశ్య మహాసభ, ఐవిఎఫ్, ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర కుంకుమ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త, పసుమర్తి శ్రీనివాస్ గుప్త, దారా లక్ష్మణ్ గుప్త, కే ఎస్ సంపత్ కుమార్ గుప్త, జయకృష్ణ గుప్త, నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్ గుప్త, చిన్నం సత్యనారాయణ గుప్త, కోటేశ్వర రావు, పృధ్వీ గుప్త, కే వి గుప్త, జయకిశోర్ గుప్త, నటరాజు గుప్త, లక్ష్మి అన్నపూర్ణ, గాయత్రీ, లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

భారత్ తో పెట్టుకుంటే" పాకిస్థాన్ నేల మట్టం అవుతుంది టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం సీనియర్ నాయకులు షాహబుద్దిన్ ఖాన్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులను భారత్ సైన్యం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు జరిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేశారు. ఇది నయా భారత్ అని భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించింది. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే భారత్ చూస్తూ ఊరుకోదని నిరూపించిందిసిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ముఖ్యంగా భారత సైనిక దళాలకు ధన్యవాదాలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ మహేశ్వరం

# డిప్యూటీ కమీషనర్ శ్రీశాంతి ని కలిసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమీషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా ప్రశాంతి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అని కోరారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్...



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) : మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని బుధవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ గచ్చిబౌలి లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్బంగా ఉద్యమ సమయం లోని జ్ఞాపకాలతో తో ప్రస్తుత శేరిలింగంపల్లి లోని పరిస్థితులు చర్చకు వచ్చాయని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.. అలాగే ఈ సందర్బంగా హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కూడా ఉన్నారు.

# ఉగ్రవాద శిబిరాలపై దాడి...

సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) : పహాల్గం ఉగ్ర దాడికి ప్రతీకారంగా, ఆక్రమిత కాశ్మీర్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబిరాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురుదాడికి మద్దతు పలుకుతూ హాఫీజ్ పేట్ డివిజన్ మంజీర పైప్ లైన్ రోడ్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించిన సంబరాల కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు నిర్వహించి, పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పర్ణశాల రామయ్య కు19,20,061/- ఆదాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా 19,20,061/- రూపాయల ఆదాయం స్వామివారికి సమకూరింది. 328 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరింది. అదేవిధంగా రెండు మలేషియన్ రింగిట్లు ఫారిన్ కరెన్సీ రూపంలో స్వామివారి హుండీలో లభించాయి. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణారావు, హుండీ లెక్కింపు పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, స్వచ్ఛంద సేవకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హలో కిడ్స్ ఫిలాసఫీ ప్రీ స్కూల్ ప్రారంభించినరవికుమార్యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) :



హఫీజ్పేట్ డివిజన్, వినాయక్ నగర్ రోడ్ లో హలో స్కూల్ కరస్పాండెంట్ ప్రసూన-బుచ్చయ్య గుప్తా ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవి కుమార్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ బృందం అత్యంత అనుభవిజ్ఞులై ఉండి పిల్లల పట్ల అంకితభావం కలిగిన వారై ఉండాలి వారు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, పిల్లలతో స్నేహంగా ఉంటూ, వారి సందేహాలను తీరుస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన బోధనా అందించినట్లయితే, పిల్లలు నేర్చుకోవడం ఒక భారంగా కాకుండా ఒక ఆనందంగా పాఠాలు నేర్చుకుంటారని తెలుపుతూ స్కూల్ యాజమాన్యానికి ఫీజుల నియంత్రణ పద్ధతి పాటిస్తూ తల్లిదండ్రులపై భారం మోపకుండా ఒక నిర్దిష్టమైన ఫీజులను వసూలు చేయాలని రవి కుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కేశవ వీరమల్లు, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, అధ్యక్షులు జితేందర్, లక్ష్మణ్, గణేష్, మహేందర్, నరేందర్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై మంత్రికి వినతి పత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



తెలంగాణలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకే అందించాలని, దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలో ప్రజలు అనేక సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పర్యటన సందర్భంగా సందర్భంగా ఆయనకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. దుమ్ముగూడెం మండలంలో ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, త్రాగునీరు, సాగునీరు, అంతర్గత రోడ్ల నిర్మాణం, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ కాలనీలు, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి సమస్యలను పరిష్కరించాలని, మండలంలో ప్రధానంగా సీడ్ వ్యవసాయం జరుగుతుందని, కొందరు దళారులుగా వ్యవహరించి రైతులని మోసం చేస్తున్నారని, ఇటువంటి దళారీ వ్యవస్థ పై చర్యలు తీసుకోవాలని సీడ్ వ్యవసాయం చేసి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ దుమ్ముగూడెం మండలంలోని మారేడుబాక, తూరుబాక, సింగవరం, పౌలూరిపేట వరకు సాగునీరు అందించాలని, అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం మిగిలిన పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొరస చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాపు చూపిన అహింస మార్గమే కాంగ్రెస్ సిద్ధాంతం

పాకిస్తాన్ దాడి భారతదేశంపై చేసింది – ఓ వర్గంపై కాదు బీఆర్ఎస్ తుడిచి పెట్టుకుపోయింది: కెఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో కిచ్చెన్నగాంధీజీ చూపిన అహింస మార్గమే కాంగ్రెస్ సిద్ధాంతం అని సికింద్రాబాద్ జిల్లా పరిశీలకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఎల్లారెడ్డిగూడ (అమీర్ పేట దగ్గర) లో పీజేర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది.డీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అబ్జర్వర్స్ లక్ష్మారెడ్డి, సిద్దేశ్వర్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అజహారుద్దీన్ సహా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రతో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోయామని గుర్తు చేశారు.బీజేపీ మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి విభజన రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు.బడుగు బలహీన వర్గాలు, మహిళలు రాజ్యాంగ పదవులుఅనుభవిస్తున్నారంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమని కిచ్చెన్న తెలిపారు.బీఆర్ఎస్ రాష్ట్రంలో తుడిచి పెట్టుకుపోయిందని అన్నారు.పాకిస్తాన్ దాడి ఓ వర్గంపై కాదు – భారతదేశంపై జరిగిందన్నారు కేఎల్ఆర్.పహల్గాంలో అసువులు బాసిన టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని కాసేపు మౌనం పాటించారు కాంగ్రెస్ నేతలు.ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(మే7) సూర్యాపేట:



పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సోను శుక్ల మూలవిరాట్ శ్రీ వాసవి మాతకు, శ్రీ గణపతి, శ్రీ నగేశ్వర స్వామి, వాసవి మాత ఉత్సవ విగ్రహం కు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రికులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత పారాయణం, శ్రీ లలిత మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించగా దేవాలయ అర్చకులు గణపతి పూజ పుణ్యాహవాచనం మంటపారాధన తదితర పూజలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు సింగరీ కొండ సురేందర్ ఈగ వెంకటేశ్వర్లు కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు సింగిరి కొండ రవీందర్, మీలా వాసుదేవరావు తోట శ్యాం ప్రసాద్ గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రామమూర్తి,చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కు మల్ల కృష్ణ,పబ్బతి వేణుమాధవ్ బచ్చు పురుషోత్తం,మిట్టపల్లి రమేష్ స్వాతి, గుండా ప్రేమలత,గుండా సుధా మాధురి,జ్యోతి, తేడ్ల పల్లవి, తోట కమల,మిట్టపల్లి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు..

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలులిపాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, మన సైనికులకు, దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకూడదని. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని. పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధంగా ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ముందడుగు వేసిన తీరు గర్వకారణమని అన్నారు. భారత్ ప్రధాని మోడీ గారికి అలాగే అమిత్ షాకు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. బొట్ల ప్రసాద్. కిల్లేటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. యాగండ్ల లక్ష్మీనారాయణ. కోను శ్రీనివాస్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. మల్లేశం యాదవ్. హరీష్. ఆనందం. సంతోష్. గంగాధర్. శ్రీధర్ గౌడ్. హర్షవర్ధన్. గౌతమ్. సాయి. నీలం రవి. పరశురాములు. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారులి

# ఘనంగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవములు

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 7 కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి పట్టణంలోని మల్లెల గట్టుపై గల శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవములు ఘనంగా జరుపబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి పూజ,పుణ్యవచనం, మూలమంత్రయజ్ఞ0,పూర్ణాహుతి మహోత్సవం జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి గారు హాజరయ్యారు. అనంతరం కమిటీ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కర్నెకంటి జంగా చారి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాలజ్ఞానం ప్రకారం కలియుగం నడుస్తుందని, వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాలజ్ఞానం లో చెప్పిన విధంగా భవిష్యత్తు లో యధావిధిగా అదే జరుగునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పసునూరి నరేందర్ చారి, మల్లోజువీరాచారి,మోర కిరణ్ చారి,భాస్కర్ చారి,మల్లోజువీరాచారి,అచ్యుతాచారి, ఆందోజుకోటాచారి, బొల్లోజువెంకటాచారి,పోలోజు శివ చారి ,నారోజు సైదాచారి, నడికూడనరసింహ చారి,పసునూరి సత్యనారాయణ చారి, నాగచారి,మినాచారి,కర్నెకంటి రజినీకాంత్ ,గుంటోజు సత్తయ్య, విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డుపవర్ప్రాజెక్టులోవిషాదం

ముగ్గురు కార్మికులు మృతి, పలువురు గాయాలు

ప్రజాగొంతుక న్యూస్ మే 07, జవహర్ నగర్.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ డంపింగ్ యార్డు పవర్ ప్రాజెక్టు రెండవ దశ పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు మృతి చెందారు. డంపింగ్ యార్డ్ లో పవర్ ప్రాజెక్టులో భాగంగా చిమ్నీలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పవర్ ప్లాంట్ కు సంబంధించిన లిఫ్టు ఒక్కసారిగా కూలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఉదయం జరిగిన ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్ కు చెందిన సురేష్ సర్కార్, ప్రకాష్ మండల్, అమిత్రాయ్ లు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ప్రమాదం జరిగిన వెంటనే ముగ్గురిని హుటాహుటిన ఈసీఐఎల్ లోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు కూడా తెలుస్తోంది.

# నిస్వార్థ సేవకు దక్కిన ప్రతిఫలం ఇరుగు నవీన్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




స్నేహితుల అండతో ప్రతి నెల రక్త దాన శిబిరాలు ఏర్పాటుఈ సత్కారం మాలో మరింత బాధ్యత ను పెంచిందిఆశ్రయ సేవా సొసైటీ అధ్యక్షుడు ఇరుగు నవీన్ కార్యదర్శి తగరం రమేష్ఖమ్మం పట్టణం నందు తలసేమియా దినోత్సవం సందర్భంగా. ఐ యం ఏ ఫంక్షన్ హాల్ నందు. నిర్వహించిన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా డిఎంఎచ్ఓ కళావతి భాయ్, ఏ సి పీ. నర్సయ్య హాజరైన ఈ కార్యక్రమంలో ఆశ్రయ సేవా సొసైటీ తరుపున 2019 నుండి అనేక సేవా కార్యక్రమాలతో పాటు ముఖ్యం గా ప్రతి నెల తలసేమియా చిన్నారుల కు గర్భిణీ స్త్రీల కు రోగుల కొరకు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారికి అండగా నిలుస్తున్న ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ను మెమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, తలసేమియా వ్యాధి.జన్యుపరమైనది, మేన రిక వివాహాలు చేసుకోవడం వలన ఈ వ్యాధి వస్తుంది అని, వివాహాని ముందు ప్రతి ఒక్కరూ హెచ్ బి ఏ టు.పరీక్ష చేసుకోవాలని, తద్వారా ఈ వ్యాధిని అరికట్ట వచ్చని అన్నారు,నిర్వాహకులు పొద్దుటూరి అనితా రవిచంద్ర మాట్లాడుతూ..యువత చెడు మార్గాల్లో పయనించ కుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయం అని అన్ని దానాల్లో కెల్లా రక్త దానం గొప్పది అని ప్రాణం ఉంటేనే ఏదైనా చేయవచ్చు అని, ప్రతి 15రోజులకు ఒకసారి చిన్నారులకు రక్త%శీ% ఎక్కించాలి అని, లేకుంటే వారి ప్రాణాలకు ప్రమాదం,రక్తం అందించే క్రమం లో వీరు రక్తం దాన శిబిరాల ఏర్పాటు కోసం చేసే కృషి ఎనలేనిది అని,మా సంస్థ కు తలసేమియా చిన్నారులకు. ఎల్లవేళలా అందుబాటు ఉంటూ వారికి రక్తాన్ని అందించడం మాకు అండగా నిలవడం నిజం గా అభినందించాల్సిన విషయం అని, వారు అన్నారు, ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు ఇరుగు నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవ లో భాగస్వాములు కావాలని, మనిషిగా పుట్టినందుకు సాటి మనిషి కి సహాయకారిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి సాటి మనిషిని కాపాడాలి అని అన్నారు. మా సేవలు నిరంతరం కొనసాగుతాయి అని, ఇది కేవలం మా ఒక్కరి కృషి కాదు సమిష్టి గా అందరి సహకారం తోనే. అనేక మందికి రక్తం అందించగలుగు తున్నాము అని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం తో రక్త దానం చేయాలని, అపోహలు వీడి అవగాహన కలిగి అని, ఉండాలి అన్నారు . ఈ సత్కారం రక్త దాతలకు అంకితం అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నారాయణ మూర్తి,కొల్లి అనుదీప్, జంగాల సునీల్ కుమార్,గవర్నమెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట రమణ నిర్వాహకులు పొద్దుటూరి అనితా,రవిచంద్ర, పావని, ఉదయ్ భాస్కర్ ఆశ్రయ సేవా సొసైటీ కార్యదర్శి తగరం రమేష్, సభ్యులు తమ్మారపు మదన్ సాయి, నంబూరి అక్షయ్, వంశీ తలసేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యామలరావు ప్రజా ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మధిర మండలం దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలారావు అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు మాట్లాడుతూ,ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోకూడదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు.ఫీజుల రూపంలో ప్రవేటు పాఠశాలకు చెల్లించే నగదును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో పిల్లల పై చదువుకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం రాగిజావ సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందన్నారు.దీనితో పాటు స్కాలర్షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సునీత నాగరాజు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి  ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు ఏ కాలంలోనైనా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన రవాణా సౌకర్యం మరియు వరదల సమయంలో తమ గ్రామాలకు వెళ్లడానికి సౌకర్యంగా ఉండే విధంగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని చిన్న బండి రేవు గ్రామపంచాయతీలో 7.5 లక్షల వ్యయం తో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నరికింటి వెంకటలక్ష్మి, రవి కిరణ్ దంపతుల ఇంటి నిర్మాణ పనులకు మరియు సింగవరం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న నాలుగు కోట్ల 50 లక్షల సి ఆర్ ఆర్ నిధుల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మరియు గోదావరి వరదల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు ఆ గ్రామాలలో పనిచేసే ఉద్యోగులకు విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మా ప్రభుత్వం అన్ని గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించడంతోపాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు పేదవారికి నిర్మించే ఇవ్వాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు నిర్మించి రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు నిరుపేదలకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, హౌసింగ్ పీడీ శంకర్ మరియు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి వందనం: ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 07 (ప్రజాగొంతుక) :



అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు వందనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాక్‌లోని తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడికి రాష్ట్రం, దేశమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరముందన్నారు. పార్టీలకు అతీతంగా దేశమంతా సైన్యం వెంట నడుస్తుందన్నారు. భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి సదస్సు

ప్రజా గొంతుకు ఎలిగేడు



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో బుధవారం పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటుచేసిన నూతన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించిన సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ఈ భూ భారతి ఆర్ ఓ ఆర్ 2025 చట్టం ద్వారా రైతులకు సమస్యలు తీరుతాయని ప్రతి ఒక్కరూ భూ భారతి రెవెన్యూ సదస్సు ను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో భాస్కరరావు, రెవిన్యూ అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు మాజీ ప్రజా ప్రతినిధులు ,రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......

# ఆపరేషన్ సింధూర్ - పాకిస్తాన్ కి చావు దెబ్బ నయీం ఖాన్

మోడీ గారు ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి.. నయీమ్ ఖాన్
బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు మహమ్మద్ నయీం ఖాన్.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని మహమ్మద్ నయీమ్ ఖాన్ మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిధ దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారత సైన్యానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం ఖాన్ ధన్యవాదములు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం మే 7,





జరిగింది జరుగుతున్నది జరగబోయేది కూడా తన కాలజ్ఞానం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహిమాన్వితుడు మహనీయుడు జగద్గురువు, శ్రీ విశ్వవసూ నామ సంవత్సరము వైశాఖ శుద్ధ దశమి జగద్గురువు, శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు సజీవ సమాధి అయిన పవిత్ర దినం ఆరాధన మహోత్సవం,పటాన్చెరువు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి, 07.05.2025 బుధవారం రోజు, విద్యుత్ నగర్ కాలనీ న్యూ ఎం ఐ జి కాలనీ ఫేస్ 2 లో జరిగిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవం లో పాల్గొనడం జరిగింది, శ్రీ గోవిందమాంబ విశ్వబ్రాహ్మణ సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎన్ మధుసూదన్ చారి , ఇతర సభ్యులు నరసింహ చారి,భీష్మా చారి, దుర్గాప్రసాద్ చారి, వీరేశం లింగం, రామకృష్ణ చారి ,యాదగిరి ఇతర విశ్వకర్మ మిత్రులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం .

సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు బండ శ్రీనివాస్ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గారికి ఘనసన్మానం.
ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్




ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్..

మోడీ గారు ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి.. సాయి కృష్ణారెడ్డిబిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి.ప్రజా గొంతుక పతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని సాయి కృష్ణారెడ్డి రెడ్డి మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మానవత్వం చాటుకున్న ప్రీతి
ప్రజా గొంతుక,చౌడాపూర్:



ప్రీతి పుట్టినరోజు సందర్భంగా నిరుపేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు,వికలాంగులకు,చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలి. ఒక్కరోజైనా వారికి ఆహారాన్ని అందించడం నాకు సంతోషాన్ని కలిగించింది. ప్రతి ఒక్కరూ ఇలాగే తమ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆకలితో ఉన్న నిరుపేద చిన్నపిల్లలకు అన్నదాన కార్యక్రమం చేసి... నిరుపేద పిల్లల ఆకలి కోతని తీర్చి వాళ్ల యొక్క హృదయాలల్లో చిరునవ్వుని నింపారు అన్నారు. అన్నం లేక ఎంతో మంది నిరుపేద పిల్లలు ఆకలితో ప్రాణాలు వదులుతున్నారు. అలాంటి పరిస్థితులో జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఆకలి కొరత లేకుండా అన్నదాన కార్యక్రమం చేసి నిరుపేద ప్రజల హృదయాలను గెలుచుకుంది. ప్రీతి వల్ల 50 మంది చిన్నపిల్లలకు కడుపునిండా అన్నం పెట్టారు. ప్రీతి కి ప్రత్యేక అభినందించారు. ప్రీతి సుఖ సంతోషాలతో ఉండాలని పిల్లల తల్లిదండ్రులు ఆకాంక్షించడం జరిగింది.



# పర్ణశాల రామయ్య కు 19,20,061/- ఆదాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా 19,20,061/- రూపాయల ఆదాయం స్వామివారికి సమకూరింది. 328 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరింది. అదేవిధంగా రెండు మలేషియన్ రింగిట్లు ఫారిన్ కరెన్సీ రూపంలో స్వామివారి హుండీలో లభించాయి. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణారావు, హుండీ లెక్కింపు పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, స్వచ్ఛంద సేవకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఉడియం చేస్తూ అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ పెట్రోల్ డీజిల్ అనేక నిత్యవసర వస్తువుల ధరల భారాలు వేస్తూ కార్మికుల చట్టాలను కొల్లగొడుతూ రైతుల నడ్డి విరిచే నల్ల చట్టాలను తీసుకొస్తూ అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేకమైనటువంటి హామీలు ఇస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్నటువంటి సందర్భంలో రైతులకు సక్రమంగా రుణమాఫీ చేయకుండా అలాగే రైతుబంధు రైతులకు వేయకుండా మహిళలకు ఇచ్చినటువంటి 2500 రూపాయలను ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్లల్లో అనేక కొర్రీలు పెడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఎదురు తిరగ తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, పర్వతం నర్సింలు, అన్నెబోయిన రాజు ,భైరగొని బలరాములు, ఇంజ ఎల్లయ్య, గోల్కొండ ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి మీద అభిమానంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సీఎం రేవంత్ రెడ్డి దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా రేవంత్ రెడ్డి అభిమాని  వగలబోయిన శ్రీకాంత్ గౌడ్ జనగామ జిల్లా కేంద్రంలో ఆంజనేయస్వామి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. వారికి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించడం జరిగింది అని తెలియజేశారు. సందర్భంగా సుమారు 50 మంది ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.